

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 08-02-2026 సంపుటి :02 సంచిక : 121 పేజీలు :02 వెల : 3.00





# భారత రైతులకు పూర్తి రక్షణ



2

ట్రేడ్ డీల్‌పై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



3

## కేంద్రంపై పిచ్చి ప్రేలాపనలు మానుకో


# కాంగ్రెస్,బీజేపీలను నమ్మొద్దు

**కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7**

కాంగ్రెస్ బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు.నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.

2



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
ఆదివారం
08.02.2026
2

# కరీంనగర్ కార్పొరేషన్ 35వ డివిజన్‌లో మాదవీలత హవా

**విద్యాధికురాలు కావడం కలిసివచ్చే అవకాశం**
**గెలుపుకోసం అహర్నిశలు కష్టపడు తున్న శ్రేణులు**
**గెలిపిస్తే డివిజన్ ప్రజలకు అండగా ఉంటాను**
**ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా**
**కార్పోరేటర్ అభ్యర్థి మెంగనీ మాధవీలత**





**తెలంగాణ జీవగడ్డ, కరీంనగర్**
కరీంనగర్ కార్పోరేషన్ ఎన్నికల నేపథ్యంలో 35 వ డివిజన్ లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నుండి సింహం గుర్తుపై పోటీ చేస్తున్న మెంగనీ మాధవీలత గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. మాధవీలత గెలుపు కోసం ఆమె అభిమానులు, ముఖ్యంగా డివిజన్ మహిళా ఓటర్లు అహర్నిశలు కష్టపడుతున్నారు. మాధవీలత గతంలో 1995 నుండి 2000 వరకు కరీంనగర్ 17 వ వార్డు కౌన్సిలర్ గా పని చేశారు. 1998 నుండి 2000 వరకు తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా పని చేసి 50 మహిళా సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు 150 మహిళా సంఘాల మహిళలకు పెన్సన్లు ఇప్పించడంలో ఎనలేని కృషి చేశారని డివిజన్ మహిళలు తెలిపారు. రాజకీయాలలో చురుకుగా ఉంటున్న సమయంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడంతో 2002 నుండి 2025 వరకు టీచర్ గా ఉద్యోగిగా విధులు నిర్వర్తించి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డులు




అందుకున్నారు. ఉపాధ్యాయురాలుగా పదవీ విరమణ పొందిన అనంతరం తనలో ఉన్నటువంటి ప్రజా సేవ గుణంతో మళ్లీ 35 వ డివిజన్ లో కార్పోరేటర్ గా ఎన్నికల బరిలో నిలిచారు.ఈ క్రమంలో డివిజన్ లో మహిళలతో పాటు డివిజన్ వాసులు మాధవీలతను కార్పోరేటర్ గా గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నారని చర్చ నడుస్తుంది.ఈ సంధర్భంగా మాధవీలత మాట్లాడుతూ తనను కార్పోరేటర్ గా గెలిపిస్తే డివిజన్ లో ఉన్నటువంటి సమసస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని డివిజన్ లో ఉన్నటువంటి విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్తు కోసం తన వంతు సహాయం అందిస్తానని హామీనిచ్చారు.

## ఎస్ యూ యూనివర్సిటీలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నేతల డిమాండ్**
**యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేత**



**తెలంగాణ జీవగడ్డ, , కరీంనగర్**
శాతవాహన విశ్వవిద్యాలయంలో సామాజిక ఉద్యమ కారులైన జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎస్ యూ జేఏసీ ఆధ్వర్యంలో వీసీ కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కరికే మహేష్ మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రారంభించి ఇరవై సంవత్సరాలు అవుతున్న యూనివర్సిటీ ప్రాంగణంలో సామాజిక ఉద్యమకారుల విగ్రహాలు లేకపోవడం బాధాకరమని అన్నారు. అట్టడుగు వర్గాల విద్యార్థులు, మహిళలు ఈ స్థాయి విశ్వవిద్యాలయల్లో చదవడానికి కారణం జ్యోతిరావు పూలే,సావిత్రి భాయ్ పూలే, అంబేద్కర్ లాంటి సామాజిక ఉద్యమ కారుల కృషి ఫలితమే అని, సమాజం మొత్తం విద్య అందక అంధకారంలోకి, కుల వివక్షను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఇట్లాంటి సామాజిక ఉద్యమ కారుల జీవితం గురించి వారి పోరాటాల గురించి సమాజానికి ముఖ్యంగా విద్యార్థులకు తెలియడం అత్యవసరం అని అన్నారు. తెలంగాణ లోని చాలా విశ్వవిద్యాలయల్లో వారి విగ్రహాలు ఏర్పాటు చేశారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న శాతవాహన యూనివర్సిటీలో కూడా ఆ మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ జేఏసీ నాయకులు శివ, సాయి కుమార్, ప్రేమ్ సాయి, కృష్ణ, లక్ష్మణ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు: హరీశ్‌రావు



కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు.సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7కాంగ్రెస్ బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు.నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.

బీజేపీ ప్రభుత్వంలో పాల ధరలు, జీఎస్టీలు పెరిగాయి..కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# గోదావరి నీళ్లతో ప్రజల కాళ్లు కడుగుతాం



గోదావరి నీళ్లతో తాండూరు, వికారాబాద్, పరిగి ప్రజల కాళ్లు కడుగుతామని, వికారాబాద్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇవాళ పరిగి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీలది చీకటి ఒప్పందమని రేవంత్ విమర్శించారు. పరిగి, ఫిబ్రవరి 7: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని కీలక మున్సిపాలిటీ పరిగిలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు. గత పాలకుల తప్పిదాలను సరిదిద్దుతూ, సంక్షేమమే ధ్యేయంగా తమ రెండేళ్ల పాలన సాగిందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలు లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 'బీఆర్ఎస్ ఆఫీస్‌లోనే బీజేపీ నేతలకు టికెట్లు ఇస్తున్నారు. ఈ విషయాన్ని తాండూరుకు చెందిన బీజేపీ నేతలే స్వయంగా చెబుతున్నారు' అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఏనాడు స్థానిక సమస్యలను పట్టించుకోలేదని, ప్రజల కష్టాల కంటే తమ రాజకీయ ప్రయోజనాలకే వారు ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి విమర్శించారు.నీటి ప్రాజెక్టులు - రూ. వేల కోట్ల దోపిడీనీటి ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడిందని సీఎం రేవంత్ ఆరోపించారు. వేల కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని, ఇది బీఆర్ఎస్ నేతల అవినీతికి నిదర్శనమని అన్నారు. గోదావరి నుంచి 300 టీఎంసీలు సద్వినియోగం చేసుకుని ఉంటే 30 లక్షల ఎకరాలకు నీరు అందేదని.. కానీ గోదావరి ముసుగులో నిధులు దోచుకున్నారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వాలన్న ఆలోచన గత పాలకులకు రాలేదని, తాము గోదావరి నీళ్లతో తాండూరు, వికారాబాద్, పరిగి ప్రజల కాళ్లు కడుగుతామని సీఎం హామీ ఇచ్చారు.వికారాబాద్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్పరిగి, వికారాబాద్ ప్రాంతాల అభివృద్ధిపై సీఎం రేవంత్ స్పష్టమైన హామీలు ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తెస్తామని స్పష్టం చేశారు. వికారాబాద్ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు పనులను వేగవంతం చేశామని, ఓఆర్ఆర్ తరహాలోనే ప్రాంతీయ రింగ్ రోడ్డు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, తద్వారా అభివృద్ధి పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు.

# భారత రైతులకు పూర్తి రక్షణ

అమెరికాతో ట్రేడ్ డీల్‌లో భాగంగా భారత వ్యవసాయ రంగానికి పూర్తి రక్షణ లభించిందని కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్ తాజాగా పేర్కొన్నారు. ట్రేడ్ డీల్‌కు సంబంధించిన కీలక వివరాలను తాజా పత్రికా సమావేశంలో వెల్లడించారు.ఇంటర్నెట్ డెస్క్: అమెరికాతో ఇటీవల కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపైకేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూశ్ గోయల్‌స్పందించారు. ఈ ట్రేడ్ డీల్‌లో భారత రైతులకు, ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలకు పూర్తి రక్షణలు కల్పించామని చెప్పారు. అదే సమయంలో భారత వ్యవసాయ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసేందుకూ అవకాశం దక్కిందని అన్నారు. ఎర్రజొన్నలు, వైన్స్, స్పిరిట్స్ వంటి కొన్ని ఎంపిక చేసిన అమెరికా ఉత్పత్తులను మాత్రమే భారత్‌లోకి అనుమతించినట్టు తెలిపారు. పూర్తిస్థాయి ఒప్పందంపై మార్చ్‌లో భారత్, అమెరికా సంతకాలు చేస్తాయని తెలిపారు. ఆ తరువాత 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్‌లోకి భారత ఎగుమతిదారులకు అవకాశం లభిస్తుందని వివరించారు.ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌పై సుంకాలు తక్కువని తెలిపారు ఇరు దేశాల మధ్య కుదిరిన ఉమ్మడి కార్యాచరణ ప్రకారం, భారత్‌పై ప్రతీకార సుంకం 18 శాతానికి తగ్గిందని చెప్పారు. అదనంగా విధించిన 25 శాతం సుంకాన్ని కూడా అమెరికా ఉపసంహరించుకుందని చెప్పారు.'మన ఉత్పత్తులపై సుంకం 18 శాతం. ఇది పొరుగు దేశాలతో పోలిస్తే మెరుగు' అని తాజాగా నిర్వహించిన పత్రికా సమావేశంలో కేంద్ర మంత్రి తెలిపారు. చైనా వస్తువులపై 35

## కేంద్రంపై పిచ్చి ప్రేలాపనలు మానుకో



**సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి వార్నింగ్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు.హైదరాబాద్, ఫిబ్రవరి 7 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. శనివారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు.పిచ్చి ప్రేలాపనలు చేయొద్దు..పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రచారానికి పవన్ కల్యాణ్.?ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## విప్లవ స్వాప్నికుడు

రాయలసీమ వెనుకబాటుతనం నుంచి విప్లవోద్యమ ఆచరణలోకి వచ్చాడు రవూఫ్. విప్లవకారుని జీవన విధానం ఏ రీతిలో ఉండాలో రవూఫ్ జీవనం ఒక నమూనా. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుంచి చారు మజుందార్ రూపొందించిన విప్లవ పంథా వైపు ఆయన అడుగులు వేశాడు. తన రాజకీయ కార్యాచరణకు కుటుంబం అడ్డంకి అని నమ్మి, ఒంటరిగా జీవితాన్ని కొనసాగించాడు. చదివింది న్యాయవాద వృత్తి అయినా, ప్రజల మధ్య రాజకీయ కార్యకర్తగా పనిచేశాడు. ముస్లిం అస్తిత్వానికి దూరం జరిగాడు. మానవ సమాజంలో మనుషులందరూ కలిసి ఉండాలనే భావనను జీవితమంతా కొనసాగించాడు. విప్లవాన్ని చూసే దృష్టి కోణంలో అనేక అవగాహనలను, అభిప్రాయాలను గౌరవిస్తూనే... ఏకైక మార్గం నక్సల్బరీ పంథా అని నమ్మాడు.

భిన్న వర్గాల ప్రజలు నూతన భారతదేశ నిర్మాణం కోసం పనిచేయాలనే భావన రవూఫ్‌కు ఉండేది. ప్రజలే చరిత్ర నిర్మాతలనే మావో ఆలోచనను అన్వయించుకున్నాడు.

భారతదేశంలో కోట్లాది రైతులు భూమి ఆధారంగా జీవిస్తున్నారు. రైతుల ఉన్నతే ఈ దేశ భవిష్యత్తు అని నమ్మాడు. అదే సమయంలో కార్మికవర్గ పోరాటాలను గమనిస్తూ, వాటిని తన రాజకీయ కార్యాచరణలో భాగం చేశాడు. తొంభై ఏళ్ల జీవితంలో అన్ని వర్గాల ప్రజలకు భరోసాగా నిలిచాడు. భారతదేశ పునర్నిర్మాణం అన్ని రంగాలలో జరగాలంటే నిజాయితీ, పోరాటరూపం ఉంటేనే సాధ్యపడుతుందని విశ్వసించాడు.

పదమూడేళ్ల జైలు జీవితాన్ని రాజకీయ పాఠశాలగా మార్చుకున్నాడు. వివిధ ప్రాంతాల విప్లవకారులును జైల్లోనే కలుసుకున్నాడు. అది విప్లవమార్గానికి బీజాలు వేసింది. భారత విప్లవోద్యమం ఆపరేషన్ కగార్ మధ్య తన మార్గాన్ని






## క్రిష్‌తో విన్యాసాలకు

# సిద్ధమేనా



ప్రియాంక చోప్రా బాలీవుడ్ లో సినిమా చేయనుందనే వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. హిందీలో ఆమె కమ్‌బ్యాక్ 'క్రిష్ 4' అని టాక్ నడుస్తోంది.గ్లోబల్‌స్టార్ ప్రియాంక చోప్రా ప్రస్తుతం తెలుగులో మహేశ్‌బాబు, రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న 'వారణాసి' చిత్రంలో నటిస్తోంది. 'ది స్కై ఈజ్ పింక్', 'వి ఆర్ వన్ ఫ్యామిలీ' చిత్రాల తర్వాత హిందీలో ఆమె ఒక్క సినిమా కూడా చేయలేదు. వరుసగా ఇంగ్లిష్ చిత్రాలు, సిరీస్‌లలోనే నటించింది ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమా చేయనుందనే వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. హిందీలో ఆమె కమ్‌బ్యాక్ 'క్రిష్ 4' అని టాక్ నడుస్తోంది. అయితే ఇప్పుడు గురించి మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'క్రిష్ 4'లో నటించడానికి ప్రియాంక అంగీకారం తెలిపిందని బాలీవుడ్ మీడియా చెబుతోంది. తిరిగి బాలీవుడ్ సినిమాల్లోకి రావడానికి ఆమె ఎంతో ఉత్సాహంగా ఉందని టాక్ నడుస్తోంది.బాలీవుడ్ యాక్షన్‌స్టార్ హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమిది. ఈ చిత్రానికి దర్శకుడు కూడా ఆయనే. దర్శకుడిగా హృతిక్‌కు తొలి సినిమా ఇది. అంతరిక్ష నేపథ్యం, టైమ్ ట్రావెల్ ఇతివృత్తంతో ఈ సినిమా ఉండనుందని, ఏప్రిల్ నుంచి సెట్స్ మీదకు వెళ్లనుందని తెలిసింది. ఇంతకు ముందు వచ్చిన క్రిష్ సిరీస్ చిత్రాల్లో కూడా ప్రియాంక చోప్రానే కథానాయిక. ఆమె అయితేనే ఈ కథకు యాప్ట్‌గా ఉంటుందని హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ ఈ సినిమా ప్రకటన సందర్భంలో వెల్లడించారు.